## నిబంధనలకు అనుగుణంగా

# బక్రీద్ పండుగను జరుపుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజాపక్షం/జనగామ:** నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఈనెల 28న బక్రీద్ పండుగ సందర్భంగా నిబంధనలకు అనుగుణగా ఎలాంటి జంతుబలులు జరుగకుండా ఉండేందుకు డీసీపీ రాజమహేంద్ర నాయక్, జేసి బెన్షాలోమ్‌లతో కలిసి కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారులు, హిందూ, ముస్లీం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి తీసుకోవాలని జాగ్రత్తలు, విధి విధానాలపై సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 48 ప్రకారం పశుజాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుటకు, జంతువులను వధించుట నిషేదమన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారం ఆవులు, దూడలు పాలిచ్చే పశువులు, పనిచేసే పశువులను వధించడం నిషేదమన్నారు. బక్రీద్ పండుగను ప్రశాంతంగా సోదరభావంతో నిర్వహించుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీవీహెచ్‌వో మురళీధర్ రావు, అధికారులు, హిందూ, ముస్లీం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 26 మే, 2026 | పేజీలు : 08


## ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి

# రైతులను ఆదుకోవాలి




### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ప్రభుత్వం ఏర్పాటుచేసిన పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు విషయంలో జిల్లా అధికారులు, సివిల్ సప్లై అధికారులు తత్సరం చేయడం వల్ల రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ అన్నారు. సోమవారం మండలంలోని కంచనపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి పద్మ, సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డితో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో ఎక్కడ చూసినా సరియైన రవాణా సౌకర్యం లేక వందలాది బస్తాలు కుప్పలుగా పెట్టి ఉన్నాయని, రైతులు కొనుగోలు కేంద్రాలలో పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వానికి ఎందుకు అర్థం కావడం లేదని ఆమె మండిపడ్డారు. వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. మూడు రోజులలో కొనుగోలు పూర్తి చేయకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ సందర్శనలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, సోమయ్య, సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి, హైకోర్టు న్యాయవాధి సాధిక్ అలీ, నాయకులు కందుకూరు మల్లేష్, ప్రవీణ్, గుండె సుధాకర్, నాల్కపల్లి దావీదు, పసుల దానియేలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో

# విచారణ చేపట్టాలి: సిపి



**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రజాసమస్యలకు ప్రజాఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని వరంగల్ పోలీస్‌కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు.ప్రతిసోమవారం వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నందు నిర్వహించే ప్రజాఫిర్యాదులను కార్యక్రమంలో కమీషనరేట్ నలుమూలల నుండి ఫిర్యాదుదారులు తమసమస్యలను పోలీస్ కమీషనర్ కి స్వయంగా తెలియజేశారు.సమస్యలను విన్న పోలీస్ కమీషనర్ సంబందిత పోలీస్ అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి బాధితుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈరోజు పోలీస్ ముఖ్య కార్యాలయంలో దాదాపు 6 ఫిర్యాదులను సేకరించడం జరిగింది.వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ సమస్యలు,భార్యాభర్తల సమస్యలు,తదితర విషయాలు ఉన్నట్లు సిపి తెలిపారు.వరంగల్ పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా అసాఘిక కార్యకలాపాలపై ఎలాంటి సమాచారం ఉన్న 8712685257 నంబరుకు వాట్సప్ ద్వారా తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివనారాలు గ్యోపంగా ఉంచబడుతాయని వరంగల్ పోలీస్ కమీషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు.

## పుష్కర ఘాట్ వద్ద ఆకట్టుకుంటున్న

# ఆధ్యాత్మిక కార్యక్రమాలు

### ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న నవ రత్నమాలా హారతి

### భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్న భక్త గణం



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన కాళేశ్వరంలో వైభవంగా కొనసాగుతున్న సరస్వతీ అంత్య పుష్కరాల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుని మంత్రముగ్దుల్ని చేస్తున్నాయి. త్రివేణి సంగమ పుష్క ఘాట్ తీరం వద్ద ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పుష్కర భక్తులు తన్మయత్వం పొంది భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. సరస్వతి పుష్కర ఘాట్ వద్ద భారీ సెట్టింగులతో ఏర్పాటు చేసిన వేదిక ప్రాంగణంలో కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న నవ రత్నమాలా హారతీ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండగా ఈ వేదిక ముందు వైపులో ఉన్న వేదిక వద్ద కళాకారుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. త్రివేణి సంగమ తీరంలో నిర్వహిస్తున్న తెప్పోత్సవం కార్యక్రమాన్ని వీక్షించిన భక్తులు భక్తి పారవశ్యం పొందుతున్నారు.





## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని రామన్న గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూళీలకు సోమవారం మజ్జిగ పంపిణి చేశారు. ఎంపీడీవో పర్యవేక్షణలో సర్పంచ్ కునుసోత్ యాకూబ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉపేందర్ పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ గ్రామ అద్యక్షుడు యాట అజయ్ కృష్ణ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామ నర్సరీని మొక్కల సంరక్షణపై సూచనలు చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా కూలీలకు తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కునుసోతు సోమ్లా నాయక్, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, పంచాయితి సిబ్బంది, ఉపాధి హామీ కూళీలు పాల్గొన్నారు.

## నక్సల్బరీ పోరాట స్పూర్తిని కొనసాగించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నక్సల్బరీ పోరాట స్పూర్తిని కొనసాగించాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నక్సల్బరీ పోరాట అమరుల స్మారక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ రాజ, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ 1967లో బెంగాల్‌లోని నక్సల్బరీ గ్రామంలో సాయుద తిరుగుబాటు కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో ప్రారంభం అయిందన్నారు. అనాటి ప్రభుత్వం రైతాంగ ఉద్యమాన్ని క్రూరంగా అణిచి వేసిందన్నారు. నక్సల్బరీ ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించి సీపీఐ ఎంఎల్ రూపుదిద్దుకుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు రజిత, సోమయ్య, సారయ్య, రాజు, రాహుల్, తదిరులు పాల్గొన్నారు.

## మహిళా గ్రామైఖ్య సంఘాల బిల్డింగ్‌కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో రాజుపేట, రమణక్కపేట గ్రామ పంచాయతీ లలో మహిళా గ్రామైఖ్య సంఘాల బిల్డింగ్ భూమి పూజ సోమవారం పంచాయతీ రాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య ముఖ్య అతిధిగా హాజరై నూతన మహిళా గ్రామైక్య సంఘం బిల్డింగ్ భూమి పూజ చేశారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దణసరి అనసూయ సీతక్క మంత్రి వర్గం తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి నూతన భవనాలు మంజూరి చేసిందని మహిళలు మహిళా గ్రూపుల బ్యాంకు లింకేజ్, సీఐఎఫ్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, నర్సింహా రావు, వల్లేపల్లి శివయ్య, రామిరెడ్డి, ముఖర్జీ కర్రీ నాగేంద్రబాబు, సమ్మయ్య, కోడం బాల కృష్ణ, ఏపీఎం సత్యనారాయణ రెడ్డి, సీసీలు నాగమణి శ్రీనివాస్, వీఓఎ కల్పన స్వప్న, శివ, పార్వతిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మనఅందరిభాద్యత




**ప్రజాపక్షం/వేలేరు :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేబాధ్యత మనఅందరిపై ఉందని మండలవిద్యా శాఖ అధికారి మొగిళిచర్ల చంద్రమౌళి అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ పాఠశాలలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు,వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహిండం జరిగింది. సంధర్భంగా ఎంఇఒ చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతియేటా వేసవి సెలవుల అనంతరం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమమే బడిబాట ఈకార్యక్రమం ప్రతీ గ్రామంలోని సర్పంచ్‌లు.పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే చేసి బడిమానేసిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించడమే కాకుడండా ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల గూర్చి వివరించడమేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన బోధనతోపాటు అర్హులైన ఉపాధ్యాయులు ఉంటారని ప్రభుత్వ పాఠశాలల్లోనే సత్ఫలితాలు ఎక్కువగా ఉండడమేకాకుండా మాధ్యాహ్న భోజన సదుపాయం, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, వివిధ క్రీడారంగాలలో పోటీతత్వం లాంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని తెలుపుతూ మనమండలంలోని ప్రభుత్వ పాటశాలలను బలోపేతం చేసే బాధ్యత మనఅందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి, మనోజ్, శ్రీనివాస్, రాజు, అనిత, మానస, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్‌లు విద్యార్థులలో సృజనాత్మకత



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక విద్యావారోత్సవాల సంధర్భంగా హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం కెజిబివిలో మే 11,2026 నుండి 25 2026 వరకు నిర్వహించిన 15 రోజుల సమ్మర్ క్యాంప్ ఘనంగా ముగిసింది విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని లక్ష్మంగా పెట్టుకొని ఈశిభిరాన్ని నిర్వహించారు .ఈసమ్మర్ క్యాంప్‌లో హనుమకొండ పరిధిలోని 9 కెజిబిలకు చెందిన సమారు 60 విద్యార్థినులు పాల్గొన్నారు.క్యాంప్‌లో అకాడమిక్ అభివృద్ధితో పాటు స్పీడ్ మాథ్స్,కంప్యూటర్ కోడింగ్,స్పోర్ట్స్ అండ్ గేమ్స్,కాలిగ్రఫి,యోగా స్పోకెన్ ఇంగ్లీష్,అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్,డాన్స్,అండ్‌మ్యూజిక్ తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు.ఆదివారం సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల సంధర్భంగా ముఖ్య అథిధులుగా హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్ గిరిరాజ్ గౌడ్ ,హసన్‌పర్తి ఎంఇఒ ఎ శ్రీనివాస్‌రెడ్డి,జెండలర్ అండ్‌ఈక్విటీ కోఆర్డినేటర్ ఎస్ సునీత,కెజిబివి హసన్‌పర్తి ప్రత్యేక అధికారి డి స్వప్న పాల్గొన్నారు.ఈసంధర్భంగా వారు అథిధులు మాట్లాడుతూ సమ్మర్‌క్యాంప్‌లు విద్యార్థులలో సృజనాత్మకత,ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు,వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు.కార్యక్రమంలో కెజిబివి హసన్‌పర్తి సిబ్బంది,విద్యార్థినులు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న నేతకాని సేవా ఫౌండేషన్



**ప్రజాపక్షం/కాటారం:** నేతకాని సేవా ఫౌండేషన్ బాదిత కుటుంబానిక అండగా నలిచి మానవత్వాన్ని చుటుకుంది.సోమవారం మండలకేంద్రంలోని గంట గూడెం గ్రామానికి చెందిన బౌతు సారక్క ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నేతకాని సేవా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గంట దేవదాస్ ఆధ్వర్యంలో దశదిన కర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనతరం కుటుంబానికి అండగా నిలుస్తూ రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు, అందించారు. ఈ కార్యక్రమంలో నేతకాని ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు గాలి సదువలి, కార్యదర్శి డొంగిరి రవి, బీరెల్లి చిన్న రాజయ్య, సలహాదారులు గజ్జల రాజేందర్, గంట సమ్మయ్య, గౌరవ అధ్యక్షుడు కొండగొర్ల బానయ్య, కొండ తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులతో విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి




**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ లోని పిఎం శ్రీ టిజి మోడల్ స్కూల్ వేదికగా ఈనెల 11 నుండి 25 వరకు 15 రోజుల పాటు నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలల విద్యార్థులు ఈ క్యాంపులో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చదువుతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యం సాధించాలని, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రేమ పేరుతో మోసపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ పబ్బు సతీష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ క్యాంపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాడిన పాటలు, జయ జయ తెలంగాణ నృత్యాభినయం ముగింపు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రంగాలలో చిత్రలేఖనం (డ్రాయింగ్) రజనీకాంత్, రిషి (చిత్రకళా అకాడమి, హన్మకొండ) క్లాసికల్ డాన్స్ శరత్ (ఎంజెపి డాన్స్ అకాడమి), సంగీతం ఎం. త్రివేణి లైఫ్ స్కిల్స్, మోటివేషన్ శ్రీనివాస్ (ఎస్‌జిటి, ధర్మసాగర్) డ్రోన్ టెక్నాలజీ రోబోకులం ఇన్స్టిట్యూట్ ఆర్ట్ క్రాఫ్ట్, క్లాత్ డిజైనింగ్ జె. అపర్ణ (అప్పారెల్, టిజిఎంఎస్ కమలాపూర్), ఆటలు, క్రీడలు రాజు (పిడి, టిజిఎంఎస్ కమలాపూర్) యోగా, సూర్యనమస్కారాలు రాజు ( యోగా టీచర్) లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఉప సర్పంచ్ శ్రీను, వార్డు మెంబర్లు మల్లారెడ్డి, తిరుపతి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు వచ్చేసాయ్

**ప్రజాపక్షం/జనగామ :** వచ్చే విద్యా సంవత్సరం పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేలోపు అన్ని పాఠశాలలకు పుస్తకాలు చేరాలని ప్రతి విద్యార్థికి పుస్తకాలను అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ పుస్తకాల గోదాంలో ఉన్న పాఠ్యపుస్తకాలని జిల్లా కలెక్టర్ సోమవారం బచ్చన్నపేట మండలంలో పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీలోగా మొత్తం పంపిణి ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బుక్స్ మేనేజర్, జీసీడీవో గౌసియా బేగం, సీఎంవో నాగరాజు, మండల విద్యాధికారులు శంకర్ రెడ్డి, వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బొద్దున వెంకటేశ్వర్లుకు జాతీయ అధ్యక్ష పదవి రెండోసారి ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాపక్షం/కమలాపూర్:** తమిళనాడులోని కృష్ణగిరిలో జరిగిన అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ మహసభల్లో హన్మకొండ జిల్లా గర్మిళ్ళపల్లికి చెందిన బొద్దున వెంకటేశ్వర్లు వరుసగా రెండోసారి జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే జాతీయ ప్రధాన కార్యదర్శిగా సికె సుబ్రమణి(తమిళనాడు), కోశాధికారిగా నారాయణ చౌదరి (చత్తీస్‌ఘడ్)లు ఎన్నికయ్యారు. ఈ మహాసభల్లో జీడిఎస్ ఉద్యోగులు రెగ్యులరైజ్ చేయాలని, 8వ పే కమిషన్ వర్తింపజేయాలని, పెన్షన్, మెడికల్ సదుపాయాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని కార్యదర్శి ఎస్ఎస్ మహాదేవయ్యను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని తీర్మాణించారు. వెంకటేశ్వర్లు ఎన్నిక పట్ల తెలంగాణ జీడిఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా నెట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షుడిగా విష్ణువర్దన్‌రెడి

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ఈనెల 24 తేదీన మధ్యాహ్నం రెండు గంటలకి వరంగల్ పశ్చిమ ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా నెట్‌బాల్ అసోషియేషన్ అధ్యక్ష ఎంపికలు నిర్వహించబడినవి.రాష్ట్రనెట్‌బాల్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడి రామ్మోహన్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ఓలంపిక్ అసోషియేషన్ కార్యదర్శి కైలాష్ యాదవ్ అబ్జర్వర్గా ఈఎలక్షన్లకు హాజరయ్యారు.హనుమకొండ జిల్లా నెట్‌బాల్ బాలఅసోషియేషన్ అధ్యక్షపదవికి డి విష్ణవర్దన్‌రెడ్డి,కార్యదర్శిగా సిహెచ్ సూర్యరావు ఎంపికైనట్లు తెలియజేయడమైనది.ఈకార్యక్రమంలో సాప్ మాజీడైరెక్టర్ రాజనాలశ్రీహరి,తెలంగాణరాష్ట్ర నెట్‌బాల్ అసోషియేషన్ వైస్ ప్రెజిడెంట్ లిల్లీఫ్లోరెన్స్,డివైఎస్ఓ కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గెదె మృతి, ముగ్గురు చిన్నారులకు గాయాలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని మంసాన్‌పల్లి గ్రామంలో విద్యుత్ షాక్ ఘటనలో గేదె మృతిచెందగా ముగ్గురు చిన్నారులు గాయపడ్డారు. గ్రామానికి చెందిన గడిచర్ల బిక్షపతి తన మిరప పొలానికి ఏర్పాటుచేసిన ఇనుప ఫెన్సింగ్‌కు కరెంట్ కనెక్షన్ ఇవ్వగా గేదెను మేపేందుకు వెళ్లిన హర్షిత, గోపిక, అవినాష్ ఫెన్సింగ్‌ను తాకి షాక్‌కు గురయ్యారు. గేదె అక్కడికక్కడే మృతిచెందగా చిన్నారులకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అందుకున్న బచ్చన్నపేట ఎస్ఐ శ్రీకాంత్ ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలో కొనసాగుతున్న మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులను సోమవారం దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆదేశాల మేరకు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టి యువజన నాయకులు పరిశీలించి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండల తీవ్రత విపరతంగా పెరిగిపోయిందని, ఉష్ణోగ్రతలు సైతం రికార్డు స్థాయిలో 47 డిగ్రీలకు చేరుకుంటున్న తరుణంలో కూలీలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టి యువజన నాయకులు అనిల్, మహేష్, శేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఆర్‌టిసి ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి



ప్రజాపక్షం/తొర్రూరు : ఆర్టీసీలో పని చేసి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఆర్టీసీ సంస్థ ఇవ్వాల్సిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని తొర్రూరు డిపో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులు సోమవారం ఆర్టీసీ డిపో ముందు నిరసన చేసి డిపో మేనేజర్ పద్మావతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూరు డిపోలో వివిధ హోదాల్లో పని చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించి డిపో అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పాటు నందించిన ఆర్టీసీ ఉద్యోగుల నుండి రావాల్సిన ఆర్‌పీఎస్ ఏరియర్స్ ఇప్పటి వరకు తొమ్మిది సంవత్సరాల కాలం సెటిల్‌మెంట్ సకాలంలో రాక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటలను పరిరక్షించాలి



ప్రజాపక్షం/తొర్రూరు: మండలంలోని శివారు తండాల్లో ఉన్న చెరువులు, కుంటలను ఆక్రమణల నుంచి కాపాడుతూ వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సేవాలాల్ సేన మండల నాయకులు జాటోతు సురేష్‌నాయక్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటలు భూగర్భ జలాల పెరుగుదలకు ప్రధాన ఆధారమని అన్నారు. ప్రస్తుతం అనేక చెరువులు ఆక్రమణలకు గురవుతూ తమ అసలు రూపాన్ని కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీటిని నిల్వ చేసే సహజ వనరులను సంరక్షిస్తే భవిష్యత్ తరాలకు నీటి కొరత సమస్య తలెత్తదని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వే నిర్వహించి చెరువులు, కుంటల విస్తీర్ణం గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని అన్నారు.

# కాంగ్రెస్ మున్సిపల్ యూత్ అధ్యక్షుడిగా ఎండి రియాజ్ ఖాన్ నియామకం

కేసముద్రం/ప్రజాపక్షం: కేసముద్రం మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ఎండి రియాజ్ ఖాన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి జారీ చేసిన నియామక పత్రాన్ని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా ఇంచార్జ్ భూక్య వెంకటేష్‌తో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రియాజ్ ఖాన్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తానని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక పథకాల నిర్మూలనకు కాంగ్రెస్ తరుపున పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

# స్వార్థ పరుల చేతుల్లో మోసపోవద్దు



ప్రజాపక్షం/మంగపేట: ములుగు జిల్లా మంగపేట మండల ఆదివాసీ ఉద్యోగుల, సాంస్కృతిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చుంచుపల్లిలో ఆదివాసీ ప్రజాసంఘాలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో 1973 సంవత్సరం లో గిరిజనేతరులు మంగపేట మండల షెడ్యూల్డ్ ఏరియా స్థితి పై కేసు వేయడం వల్ల ఈ మండలంలో అనిశ్చితి నెలకొన్నదన్నారు. తదనంతరం కొంతమంది వలస గిరిజనేతరులు తమ స్వార్థం కోసం, రాజకీయ ఆధిపత్యం కోసం ఈ కేసులో ప్రభుత్వం గెలిచినా వెంటనే స్టే తీసుకొస్తూ 50 సంవత్సరాలుగా మండల అభివృద్ధికి అడ్డుపడుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ఈ వలసవాద గిరిజనేతరులు గౌరవ సుప్రీం కోర్ట్ లో అప్పీల్ చేసి ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నారు. ఇలా జరగాల్సిన ఎన్నికలను పదే పదే అడ్డుకోవడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని అట్టడుగు ప్రజానీకానికి అందాల్సిన ఫలాలు అందడం లేదన్నారు. ఇలా అడ్డుకోవడం వరుసగా ఇది 3వ సారి, వీరు ప్రజల్లో లేనిపోని అపోహలు సృష్టించి, అన్నదమ్ములవలే కలిసున్న గిరిజన, సాధారణ గిరిజనేతరుల మధ్య విభేదాలు కల్పించడం మంచిది కాదని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కొండ చెంచయ్య, ప్రధాన కార్యదర్శి మద్దెల అంజయ్య, ఏఈఢబ్ల్యూసిపి రాష్ట్ర నాయకులు పొదెం కృష్ణ ప్రసాద్, గొప్ప సమ్మారావు, జిల్లా నాయకులు రవి, మద్దెల నాగేశ్వర్ రావు, గుండం పురుషోత్తం తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు నల్లబోయిన లక్ష్మణ్ రావు, డబ్బుల ముత్యాలరావు పెసా మొబిలైజర్స్ మండల అధ్యక్షులు, తుడుం దెబ్బ నాయకులు తోలేం రామకృష్ణ, మోడెం వెంకన్న మన్యసీమ డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా నాయకులు తిరుమల రావు, తోలేం సుధాకర్, పెద్దల రాంబాబు, కొమరం రవి, గొప్ప చంద్రకాంత్, విద్యార్థి సంఘం నాయకులు కబ్బాక లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



ప్రజాపక్షం/భూపాలపల్లి : ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 40 దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కలెక్టర్ మొత్తం 40 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమయపాలనతో కూడిన సేవలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని, ఇందుకు సంబంధించి ఆయా శాఖలకు వెంటనే ఎండార్స్‌మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అందిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి తప్పకుండా రశీదు అందజేయాలన్నారు. దీని ద్వారా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి, ఆర్డీవో హరికృష్ణ , అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్‌ను దొంగలించిన దుండగులు



ప్రజాపక్షం/మంగపేట: మండలంలో కమలాపురం గ్రామంలోని కవ్వాలకుంట పరిధిలో గంజి సాంబయ్య (లేటు) ఉడుగుల సాంబయ్య, రైతు పొలంలో ట్రాన్స్ఫార్మర్లో గల కాపరు తీగను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన ఆదివారం రాత్రి జరిగింది మంగపేట మండలం కమలాపురం లోని సాంబయ్య అనే రైతు పొలంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ లోని కాపరు వైరు గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం పొలం వద్దకు వెళ్ళగా ట్రాన్స్ఫార్మర్ కింద పడి ఉంది పరిశీలించగా ట్రాన్స్ఫార్మర్ లోని కాపర్ వైరును చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ విషయంపై బాధ్యత రైతులు హేమ చలపతిరావు, కరెంటు మల్లయ్య, కదురు మల్లేష్, భూక్యా రాజు, గాజర్ల సంతోష్, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



ప్రజాపక్షం/భూపాలపల్లి : మహిళ సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మదర్ తెరిసా పట్టణ సమైక్య ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చైర్మెన్ బుర్ర కొమురయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘం సభ్యులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను సక్రమంగా వినియోగించుకొని, ప్రగతిపథం వైపు అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ కే.ఉదయ్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మెప్మా డిఎంసి రాజేశ్వరి, సిఓ నిర్మల, ఆర్పీలు మదర్ థెరిస్సా పట్టణ సమాఖ్య ఓ.బీలు ఎగ్గేటి రాదా, ఓరుగంటి లక్ష్మి తో పాటు స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంలో విలువైన వస్తువులు

ప్రజాపక్షం/మహాదేవపూర్: మండలంలోని అంబట్ పల్లి గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఎల్ అండ్ టి సంస్థకు సంబంధించిన విలువైన వస్తువులు ఎలక్ట్రిక్ పరికరాలు,ఫర్నిచర్,ఇతర విలువైన వస్తువులు,సిబ్బందికి సంబంధించిన సామాన్లు కాలినట్లు దాని విలువ 1,48,11,795 రూపాలయు ఉంటుందని ఎస్సై వన్ కుమార్ సోమవారం తెలిపారు.ప్రమాదవశాత్తు ఎల్ అండ్ టి సంస్థ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగి భారీ నష్టం వాటిల్లి నట్లు గెస్ట్ హౌజ్ ఇంచార్జి తపన్ కుమార్ తెలిపినట్లు వివరించారు.తపన్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

# అర్హులకు పారదర్శకంగా కారుణ్య నియామకాలు



ప్రజాపక్షం/ములుగు: ఉద్యోగంలో ఉన్న సమయంలో మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం కారుణ్య నియామకాల విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్‌రావుతో కలిసి కారుణ్య నియామకాల ద్వారా అర్హులైన ఐదుగురికి ములుగు జిల్లా పరిధిలోని వివిధ మండల పరిషత్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులలో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఉపాధి భరోసా కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి నిబంధనల ప్రకారం న్యాయం జరిగిలే జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ నియామకాలతో సంబంధిత కుటుంబాలకు ఆర్థిక స్థిరత్వం లభించడంతో పాటు వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తుపై నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఏ వెంకటలక్ష్మిని వెంకటాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో, భానును ములుగు మండల పరిషత్ కార్యాలయంలో, డి హరీష్‌ను ఏటూరునాగారం మండల పరిషత్ కార్యాలయంలో, పి వంశీకృష్ణను వాజేడు మండల పరిషత్ కార్యాలయంలో, పి సునీతను తాడ్వాయి మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్‌డిఓ వెంకటేష్, డిఎస్‌పి కిషోర్, జిల్లా అధికారులు, సిడిపిఓలు, మండలాల ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల గ్రామంలో హెల్త్ క్యాంప్

ప్రజాపక్షం/తాడ్వాయి: తాడ్వాయి మండలం లింగాల గ్రామంలో ప్రధానమంత్రి జుగా కార్యక్రమంలో భాగంగా సోమవారం లింగాల సర్పంచ్ మొగిలిపెల్లి రవీందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ విజయ్ వేసవి కాలంలో అత్యధిక ఉష్ణోగ్రతలు వలన వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలు పాటించాల్సిన జాగ్రత్తలు గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అత్యవసర అయితే తప్ప ఎండలో వెళ్లకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఫార్మసిస్ట్ వెంకట్, ఏఎన్ఎం అనురాధ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో దివ్యాంగుడికి మోటరైజ్డ్ స్కూటీ

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దివ్యాంగుడు కంకల రాజమల్లయ్యకు ఉచితంగా మూడు చక్రాల మోటరైజ్డ్ స్కూటీ అందజేశారు. స్థానిక సాయినగర్‌కు చెందిన రాజమల్లయ్య గతంలో ప్రజావాణిలో వినతి ఇవ్వగా అధికారులు పరిశీలించి వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా వాహనం మంజూరు చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ స్కూటీ తాళాలు అందజేశారు. దీంతో ఇకపై తన పనులు తానే చేసుకునే అవకాశం లభించిందని రాజమల్లయ్య ఆనందం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఎంఈవో



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని సోమవారం జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వబాలికల పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పోడియం కాంతారావు నిర్వహించిన ముగింపు వేసవి సమ్మర్ క్యాంప్ నందు ముఖ్యఅతిథిగా మండల విద్యా శాఖ అధికారి కొర్ర సారయ్య పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం15 రోజులుగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన గేమ్స్, పేపర్ పై రంగులతో బొమ్మలు, సంస్కృతిక ముత్యాలు, యోగ, పేపర్ తో రకరకాల వస్తు తయారీలు, పదవ తరగతి పొందని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణలు నేర్చుకున్న విద్యార్థులను పరిశీలిస్తూ ప్రభుత్వం కల్పించిన సర్టిఫికెట్ ఇచ్చి విద్యార్థులను చైతన్యపరచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోడెం కాంతారావు, స్వరూప, రాజేష్, స్వామి, నాగమణి విద్యార్థులు బాలబాలికలు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఆర్యవైశ్య సంఘ నాయకులు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ తల్లి దుబ్బ వీరలక్ష్మి ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దుబ్బ వీరలక్ష్మి మృతి ఆర్యవైశ్య సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభులకు ఈ దుఃఖాన్ని భరించే మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఆర్యవైశ చైర్మన్ మారం రాము, పిఏసిఎస్ చై ర్మన్ మారం రాము, మండల కార్యదర్శి భూపతి వీరన్న, నెకొండ వాసవి కళ్యాణ మ ండపం అధ్యక్షులు తాళ్లూరి నరసింహ స్వామి, జిల్లా కార్యదర్శి దేసు లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంను కలిసిన ప్రొఫెసర్ వెంకటనారాయణ

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలుగు అకాడమీ చైర్మన్ పదవి తీసుకున్న తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవం త్ రెడ్డిని సోమవారం కలిసి ధన్యవాదాలు ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు అకాడమీ అభివృద్ధికి కావలసిన ప్రోత్సాహాన్ని అందించాలని ముఖ్యమంత్రినీ కోరడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో హై స్కూల్ నుండి పీజీ కళాశాల వరకు విద్యార్థులకు వివిధ కోర్సులకు కావలసిన పుస్తకాలను తెలుగు తో పాటు ఇంగ్లీషు ఉర్దూ భాషలలో వ్రాయించి విస్తృతంగా పంపిణీ చేయడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రికి వివరించారు. పోటీ పరీక్షలకు సంబంధించిన అనేక అంశాల గురించి తెలంగాణ యువతకు పుస్తకాలను సాధారణ ధరలకు అందించడానికి చర్యలు తీసుకుంటామని



తెలిపారు.రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో తెలుగు అకాడమీ అన్ని రకాల పుస్తకాలను ప్రజలకు విద్యార్థులకు యువతి యువకులకు అందుబాటులో పెట్టడానికి ప్రయత్నించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా సూచించారు.

# ప్రజా వినతులను తక్షణమే పరిష్కరించాలి

అదనపు కమిషనర్ చంద్రశేఖర్

నగర ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

వివిధ విభాగాలకు చెందిన 103 ఫిర్యాదుల స్వీకరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ప్రజా వినతులను తక్షణమే పరిష్కరించాలని అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అధికారులకు సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమంను పురస్కరించుకొని అదనపు కమిషనర్‌తో పాటు ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులకు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారీగా టౌన్ ప్లానింగ్ 48, ఇంజనీరింగ్



32, రెవెన్యూ 09, హెల్త్, శానిటేషన్ 10, నీటి సరఫరా 04, మొత్తం 103గా వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల రావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హెచ్ఓ లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణు ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నర్సంపేట గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఐసిడిఎస్, వైద్యశాఖ సమన్వయంతో గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గైనిక్ హెచ్ఓడి డాక్టర్ నిర్మల , ఐసిడిఎస్ ఏసిడిపివో జ్యోతిలు మాట్లాడుతూ కిషోర బాలికల నుండే ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు చేసుకోవడం వల్ల హెచ్‌బిశాతం తెలుస్తుందని, రక్తహీనత రాకుండా ఉండడానికి మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణీగా నిర్ధారణ అయిన వెంటనేహెచ్‌బిశాతం తక్కువగా ఉన్నవారు విటమిన్ఏ, ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు మునగ ఆకు, అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలు పండ్లు తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారించుకోవచ్చు అని, కృత్రిమ రక్తం ఎక్కించుకునే కంటే మనం తీసుకునే ఆహారంతో రక్తహీనత నుండి రక్షించుకోవాలని తెలిపారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మనిస్తుంది. కావున సమతుల ఆహారం



తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పాలు, గ్రుడ్డు ఒక పూట భోజనం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈనాటి ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అరుణ, డాక్టర్ సింధూర, డాక్టర్ కళ్యాణి, ఆర్ఎంఓ డాక్టర్ కలీం,డాక్టర్ నవీన్, డాక్టర్ భార్గవ్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ అలేఖ్య, హెల్త్ సూపర్వైజర్ సరోజన, నర్సింగ్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**ప్రజాపక్షం /చెన్నారావుపేట :** గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిద్ధన రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని కోనాపురం గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకం పేదలకు అందించడమే తమ బాధ్యతని అన్నారు. గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, జిల్లా కార్యదర్శి కంది శ్వేతా కృష్ణ చైతన్య రెడ్డి లత పాటు పలువురు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:**విద్యుత్ వినియోగంలో చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడంతో పాటు విద్యుత్ ఆదా కూడా సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా నెక్కొండ మండల ఎలక్ట్రిసిటీ ఏఈ చిరంజీవి సూచిస్తున్నారు. ముఖ్యంగా కరెంట్ పోయిన వెంటనే విద్యుత్ పరికరాలను ఆన్‌లో ఉంచకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. లో వోల్టేజ్ సమయంలో విద్యుత్ పరికరాలు ఉపయోగించడం వలన అవి దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా పవర్ కట్ సమయంలో ఏసీలను ఆఫ్‌లో పెట్టుకోవడం, 30 నిముషాల తర్వాత మాత్రమే తిరిగి ఆన్ చేయడం మంచిదని పేర్కొన్నారు. ఇలా చేయడం ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర విద్యుత్ పరికరాలపై భారం తగ్గుతుందని తెలిపారు. అలాగే ఓవర్ లోడ్ కారణంగా వైర్లు వేడెక్కి అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంట్లో అవసరం లేని సమయంలో లైట్లు, ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పరికరాలను ఆఫ్ చేయడం ద్వారా విద్యుత్‌ను ఆదా చేయవచ్చని అధికారులు తెలిపారు. ఎలక్ట్రిక్ ఉపకరణాలను నాణ్యమైన వాటినే వినియోగించాలని, విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల సహకారంతో విద్యుత్ తగ్గించడంతో పాటు విద్యుత్ పొదుపు సాధ్యమవుతుందని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు తెలంగాణ సర్కార్ మరో వరం..

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఎయిడెడ్ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం 2026...2027 నుండి బ్రేక్ ఫాస్ట్ అందించనున్నట్లు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. తెలంగాణ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం పేరుతో అమలు కానున్న ఈ పథకం ద్వారా 26561 ప్రభుత్వ, లబ్ది పొందనున్నారు ఇప్ప టి వరకు పాఠశాలలకే పరిమితమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ఇకపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కూడా విస్తరించనున్నారు. విద్యార్థులకు వారంలో మూడు రోజుల పాటు పాలు, ఇతర రోజుల్లో పోషకాహార అల్పాహారం అందించనున్నారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 39 కేంద్రీకృత కిచెన్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 299.90 కోట్ల వ్యయం అంచనా వేసి తొలి విడతగా రూ.180 కోట్లు మంజూరు చేసింది. ఈ నిర్ణయంపై విద్యార్థి సంఘాలు, విద్యార్థి నేతలు ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం, చదువుపై దృష్టి పెట్టిన ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ప్రభుత్వ విద్యకు మరింత బలాన్ని ఇస్తుందని అభిప్రాయపడ్డారు.

## పచ్చి రొట్టతో భూసారం మెండు

**ప్రజాపక్షం/రాయపరి:** పచ్చి రొట్ట సాగుతో భూసారి పెంపొందుతుందని వర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మండల వ్యవసాయాధికారి గుమ్మడి వీరభద్రం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆవరణంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీతో పచ్చి రొట్ట విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నత్రజని(యూరియా) వాడకానికి ప్రత్యామ్నాయంగా ప్రతి రైతు పచ్చి రొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ విత్తనాలు చల్లుకొని నేల ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. వరి, మాగానులలో ఎకరానికి 12 కిలోల చొప్పున తొలకరి వర్షాలకు జీలుగా విత్తనాలు చల్లి 40 నుండి 45 రోజులకు పూత దశకు ముందు భూమిలో కలియదున్నుకుంటే నేలకు పచ్చిరొట్ట అందుతుందన్నారు. ఈ క్రమంలో 20 నుండి 50 శాతం వరకు పర్యావరణం రక్షించబడుతుందన్నారు. నేల చవుడు కాకుండా భూమి గుల్ల బారి, మిత్ర కీటకాల సంఖ్య పరిరక్షించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గారె సహేంద్ర బిక్షపతి, పెండ్లి మహేందర్ రెడ్డి, ఏఈఓలు సాయి, క్రాంతి కుమార్, మనస్విని, రైతులు, పాల్గొన్నారు.

# ముగిసిన సమ్మర్ క్యాంపు

**ప్రజాపక్షం/రాయపరి:**మండలంలోని కొండూరు పిఎం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన 15 రోజుల సమ్మర్ క్యాంపు విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొనతం పద్మలత, సర్పచ్ రాయిని యాకయ్య మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకతను, క్రమశిక్షణను వెలికి తీసేందుకు సమ్మర్ క్యాంపు దోహదపడిందని అన్నారు. క్రమశిక్షణ, శారీరక ధృడత్వం, సాంస్కృతిక విలువలను పెంపొందించేందుకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యోగ పిరమిడ్లు, సందేశాత్మక నృత్యాలు, పల్లెటూరి విశిష్టతను తెలియజేస్తే ప్రదర్శనలు, అలాగే డ్రాయింగ్ ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు శారీరక సమతుల్యత, ఏకాగ్రత, పరస్పర సహకారాన్ని ప్రతిబింబించే



విధంగా వివిధ రకాల యోగ పిరమిడ్లను అద్భుతంగా ప్రదర్శించారు. చిన్నారుల గ్రూప్ యోగ ఆసనాలు, సృతనాత్మక యోగ ఆకృతులు పాల్గొన్న ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సమ్మర్ క్యాంప్‌లో విద్యార్థులు రూపొందించిన చిత్రాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. డ్రాయింగ్ ప్రదర్శన విద్యార్థుల ఊహాశక్తి, కళాత్మక నైపుణ్యం, ప్రకృతి దృశ్యాలు, పల్లెటూరి జీవనం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతను సామాజిక సందేశాలు ప్రతిబింబించాయి. సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే వేదికగా నిలిచింది. యోగ పిరిమిడ్లు శారీరక, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతను తెలియజేయగా, నృత్యాలు, డ్రాయింగ్ ప్రదర్శనలు సామాజిక విలువలు, పల్లెటూరి సంస్కృతి, వృక్షాల ప్రాధాన్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాయి. ఇన్స్ట్రక్టర్లు రాజు, రాకేష్, సాంబయ్య, రమేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అబేదా బేగం, ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, వివిఆర్ ఆచార్య, రఘు, సత్యనారాయణ, నాగ రాజు, శ్యామ్ సుందర్, భోజ్యా నాయక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం




ప్రజాపక్షం/అల్లాదుర్గం:మండల పరిధిలోని ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ముగింపు సమావేశం సోమవారం నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మణ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ నెల 11 నుండి నేటి వరకు నిర్వహించిన సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు డ్రాయింగ్, ఏం రైడింగ్, యోగ, సంగీతం, చిత్రలేఖనం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వీటిలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, ఉపాధ్యాయులు, విషయ నిపుణులు, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో మెదక్ విద్యార్థుల సత్తా

ప్రజాపక్షం/ మెదక్ : కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మెదక్ పట్టణానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. సూపర్ ఫైటర్స్ కరాటే ఆధ్వర్యంలో స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరటే మాస్టర్ నగేష్ మాట్లాడుతూ మెదక్ చెందిన విద్యార్థులు అద్భుత ప్రదర్శన చేసి పలువురు బంగారు, వెండి కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. సుప్న శ్రీ, చైతన్య శ్రీ, శ్రీజ, నిత్యశ్రీ, రక్షిత బంగారు పతకాలు సాధించి మెదక్‌కు గౌరవం తీసుకువచ్చారని పేర్కొన్నారు. అలాగే అఖిల్, అభినందన్ గోల్డ్ మెడల్స్ సాధించగా, భీంరావ్, విహాన్ సిల్వర్ మెడల్స్ జాశ్విక్ బ్రోంజ్ మెడల్ అందుకున్నారని తెలిపారు. ఇక నిత్యశ్రీ, అఖిల్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారని ఆయన అన్నారు. విజేతలను టోర్నమెంట్ నిర్వాహకులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ సూరభి వేణుగోపాల్, కరాటే మాస్టర్లు నవీన్, దినాకర్, నగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భాధితుడికి రెండు లక్షల ఎల్‌ఓసి అందజేత

ప్రజాపక్షం/నిజాంపేట్ : మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన పిట్ల కృష్ణ కు అనారోగ్య రీత్యా కార్పొరేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్లడం జరిగింది. కుటుంబార్థిక పరిస్థితి బాగా లేనందున వైద్య సౌకర్యాల కొరకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సహకారంతో రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసిని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భాదితునికి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు వైద్య సౌకర్యాలు కొరకై స్థానిక ఎమ్మెల్యేకు విన్నవించగా వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేసిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాతి లక్ష్మ గౌడ్, బక్కన్న గారు లింగం గౌడ్,శ్రీనివాస్, బక్కన్న గారి నర్సాగౌడ్, ఎండి సలీం, కృష్ణ గౌడ్, యాదవ రెడ్డి, రమేష్, మహేష్ తదితరులు ఉన్నారు.

# బస్తాల కోసం బంద్ చేసిన పార్టీలు..

### 1100 మంది రైతుల కన్నీల్లు కనిపించవా?

ప్రజాపక్షం/నెక్కొండ:మొక్కజొన్న కొనుగోళ్లు, ధాన్యం బస్తాల కొరత, మార్కెట్ సమస్యలపై రోడ్డెక్కి ఆందోళనలు చేసిన రాజకీయ పార్టీలకు నెక్కొండ మండలంలోని 1100 మంది రైతుల అసలు దుస్థితి కనిపించడం లేదా అనే ప్రశ్న ఇప్పుడు గ్రామాల్లో గట్టిగా వినిపిస్తోంది. బస్తాలు అలస్య మైతే ధర్నాలు, లారీలు తగ్గితే నిరసనలు, కానీ భూమి సాగు చేస్తున్న రైతు పేరు రికార్డుల్లో లేక ప్రభుత్వ పథకాలన్నీ ఇతరుల ఖాతాల్లోకి వెళ్ళిపోతున్నా ఒక్క పార్టీ కూడా ఉద్యమ చేయకపోవడం రైతుల్లో తీవ్ర ఆవేదన రేపుతోంది. ఏళ్ల తరబడి కాస్తూ, పంటలు పండిస్తూ కుటుంబాలను పోషిస్తున్న రైతన్నలు నేడు తమ భూమి తమదేనని నిరూపించుకోవడానికి రెవెన్యూ కార్యాలయాల చుట్టు తిరగాల్సిన దుస్థితి నెలకొంది. రైతుబంధు, పంట బీమా, సబ్సిడీలు, పెట్టుబడి సాయం అన్ని రికార్డుల్లో ఉన్న పేర్లకే చేరుతుండగా నిజమైన సాగుదారుడు మాత్ర అప్పుల్లో కూరుకుపోతున్నాడు. ఒక మండలంలోనే 1100 మంది రైతులు ఇలా బాధపడుతుంటే రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎన్నికల సమయంలో రైతే అన్నం పెట్టే దేవుడు అంటున్న నేతలు, సోషల్ మీడియాలో ప్రభుత్వాలపై గంటల కొద్దీ పోస్టులు పెట్టే నాయకులు, రైతు కోసం పోరాడతామనే ప్రతిపక్షాలు ఇప్పుడు ఎక్కడున్నాయని రైతులు నిలదీస్తున్నారు. పొలంలో చెమటోడ్చిన రైతు ప్రభుత్వ కళ్ళల్లో రైతుగా కనిపించకపోవడం కంటే దారుణం మరొకటి లేదని గ్రామాల్లో ఆవేదన వ్యక్తం అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఉరికాడులను సరిచేసి నిజమైన సాగుదారులను న్యాయం చేయకపోతే రైతు ఆగ్రహం మనందరి అవకాశాలు కనిపిస్తాయి. ఎద్దు ఏడ్చిన ఇల్లు, రైతు ఏడ్చిన ఊరు బాగుపడదని సొల్లు కబుర్లు చెప్పే రాజకీయ నాయకులు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతన్నలు ఆవేదనతో అంటున్నారు.

# ప్రమాదవశాత్తు మంటల్లో కాలి మరణించిన, కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు

ప్రజాపక్షం/ వరంగల్ : మంటల్లో ప్రమాదవశాత్తు చిక్కుకొని మరణించిన, ప్రమాదవశాత్తు పంటలు దగ్ధమైన రైతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండలం రేపాకపల్లి గ్రామ రైతు చాగర్ల చంద్రమౌళి భార్య భాగ్య తో కలిసి వరి పొలం కాడికి వెళ్లి గడ్డి తగలబెడుతుండగా గాలికి మంటలు విస్తరించి అందులో చిక్కుకొని సజీవ దహనం కావడం భర్తను కాపాడేందుకు ప్రయత్నించిన భార్య కూడా కాలి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత భాధాకరమన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో ఆ కుటుంబ సభ్యుల రోదనలు అంతా ఇంతా కాదన్నారు. వరిగడ్డి యంత్రాలతో తొలగించాలని ప్రభుత్వ అధికారులు చెబుతున్న చిన్న సన్న కారు రైతులకు అందుబాటులో లేనందున ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మొగుళ్ల పెల్లి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి, పిడిసిల్ల గ్రామ శివారులో రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్నలకు ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి రైతులు వనపర్తి రమేష్, నైనకంటి కృష్ణారెడ్డి, కదుర్ల రాజిరెడ్డి ,మేకల రాజు లకు చెందిన సుమారు 80 క్వింటాల మక్క జొన్నలు కాలి బూడిద కావడంతో అప్పులు చేసి ఎన్నో వ్యయ ప్రయాసలపడి పండిస్తే చేతికి వచ్చిన పంట దగ్ధమై పోయి విలపిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులు రైతు కూలీలు చేతి వృత్తుల వారు ఉపాధి పనులకు లేదా ఇతర పనులకు వెళ్లిన వారు ఎండ వడదెబ్బలకు గురై ప్రతిరోజు పిట్టల్లా రాలి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన రైతు కూలీల కుటుంబాలకు రూ. 25 లక్షలుఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, అగ్ని ప్రమాదాలతో పంటలు దగ్ధమైన రైతులకు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రెండు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలి



ప్రజాపక్షం/వరంగల్:తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద పనిచేస్తున్న ఉద్యోగులకు సక్రమంగా వేతనాలు అందక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌హెచ్ఎం తెలంగాణ రాష్ట్రంలో సుమారు 17 వేల మంది ఉద్యోగులు పొరుగు సేవల (కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్) విధానంలో వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో పనిచేస్తున్నారు. 78 విభాగాల్లో వీరు సేవలందిస్తున్నారు. కానీ వీరికి అనేక సమస్యలు వెంటాడుతున్నాయని ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. రెండు నెలల వేతనాలు ఏప్రిల్, మే తక్షణమే చెల్లించాలని, ప్రతి నెలా 5వ తేదీ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, సంవత్సరానికి 35 క్యాజువల్ సెలవులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డ్స్ , పది లక్షలు హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు, వారి కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించాలని, పిఎఫ్ సకాలంలో చెల్లించాలని, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, తెలంగాణ రాష్ట్రం లో పనిచేస్తున్న ఎన్‌హెచ్ ఎం ఉద్యోగులందరిని భేషరతు గా రెగ్యులరైజేషన్ చేయాలని రామ రాజేష్ ఖన్నా కోరారు.

## మత్తు పదార్థాల పై మరింత నిఘా పెంచాలి

### కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/మెదక్ : జిల్లాలో మత్తు పదార్థాల పై మరింత నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తు పదార్థాల నిఘా, నియంత్రణపై సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ప్రజా ప్రదేశాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ అధికారులకు ఆదేశించారు. జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాలు ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పట్టణాల వరకు ప్రజల సహకారంతో సమాచార వ్యవస్థను బలోపేతం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యానికి, కుటుంబాలకు, సమాజానికి కలిగే నష్టాలపై ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీ సి ఈ ఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, మత్తు పదార్థాల నియంత్రణ అధికారి చంద్రకళ, డిఎస్పీలు, పోలీసు ఎక్సైజ్, విద్య, రవాణా, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరువు పూడిక తీత పనులు ప్రారంభం



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో చెరువు పూడిక తీత పనులు ప్రారంభమయ్యాయి. ఈ చెరువు పూడిక పనులను ఏషియన్ పెయింట్ సిఎస్ఆర్ నిధులనుండి అంబుజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం అంబుజా ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి గ్రామ సర్పంచ్ నీరుడి తుల్జమ్మ బిక్షపతి ల చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. ఈ పనుల్లో చెరువులో నుండి మట్టిని రైతుల పంట పొలాలకు ఎరువుగా వేసుకోవచ్చు అంతేగాక కట్ట వెడల్పు పనులు, చెరువు లోతుగా ఏర్పడి నీరు నిలిచె అవకాశం ఉంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరుడి తుల్జమ్మ బిక్షపతిల వినతి మేరకు అంబుజా ఫౌండేషన్ ప్రతినిధులు ఈపూడిక తీత పనులను చేపట్టారు. ఈ పనులు పూర్తయితే గ్రామస్తులకు రైతులకు పశువులకు నీటి కొరత ఉండదని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో చెరువుల అభివృద్ధి కోసం అంబుజా ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తుందని, ఆ సంస్థ ప్రతినిధి ప్రాజెక్టు కోఆర్డినేటర్ సుందర్ ఫీల్డ్ ఫసిలిటర్ తుకారాం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నవీన్ వార్డు మెంబర్, ఆంజనేయులు, గ్రామస్తులు నర్సయ్య, బోయిని అంజనేయులు, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమష్టి కృషి అవసరం

### కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/మెదక్ : జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లపై హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీ ఈ ఓ ఎల్లయ్య, ఆర్అండ్‌బీ శాఖ అధికారి వేణు, జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డిఎస్పీలు, జాతీయ రహదారి అధికారులు, రవాణా శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామ అధ్యక్షులు శేఖయ్య సోదరుని కుమార్తె తొగిట భారతి వివాహం సందీప్ తో మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగింది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, సామెల్, భూపాల్, ప్రసాద్, కిషన్, రాజు, మల్లేష్, కిరణ్ తదితరులు ఉన్నారు.

## జూదం ఆడుతున్న ఐదుగురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** పాపన్నపేట మండలం అన్నారం గ్రామ సమీపంలో జూదం ఆడుతున్న పలువురిని సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు మండల పరిధి అన్నారం గ్రామ సమీపంలో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించగా జూదం ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3,490ల నగదు, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎక్కడైనా జూదం ఆడితే చట్ట పరంగా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## జమ్లా తాండాలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/రామాయంపేట:** మండల పరిధిలోని జమ్లా తాండాలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన 5లక్షల రూపాయల నిదులతో సీసీ రోడ్డు పనులను సర్పంచు బన్సీరాథోడ్ సోమవారం ప్రారంబించారు. గ్రామాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న నిదులతో పనులు చేపట్టినట్లు సర్పంచు తెలిపారు. తాండాలో రోడ్ల ఉంచుకొని రోడ్డు పను లు ప్రారంబించినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో ఈపనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాబోయె రోజుల్లో తాగునీరు, డ్రైనేజి, ఇస్తామని పేర్కొన్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్డు ప నులు ఎట్టకేలకు ప్రారంబంకావడంతో గిరిజను లు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచు, వార్డు సభ్యులతో పాటు తాండావాసులు పాల్గొన్నారు.

## రాయిలాపూర్ ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/రామాయంపేట:** మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో మల్లారెడ్డి ఆసుపత్రి వైద్యులు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం గ్రామ సర్పంచు గట్టు సుశీల వైద్య శిబిరాన్ని ప్రారంబించారు. ఈసందర్భంగా సర్పంచు మాట్లాడుతూ మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలతో పాటు మందులు పంపీణీ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కాత్యాయని, స్నిగ్ధ, మేనే.ర్ మహమ్మద్, నాగప్ప, వార్డు సభ్యులు ఓర్పుల మహేష్, జిన్న మంజుల, మల్లేష్, రమేష్, రాజేంద్రబాబు, షాదుల్లాతో పాటు పాల్గొన్నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

### కలెక్టర్ ప్రతిమాసింగ్



**ప్రజాపక్షం/నర్సాపూర్:** రైతులు అధైర్య పడద్దని, ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని సాయి కృష్ణ రైస్ మిల్ ను, నర్సాపూర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డిఎంసి ఎస్.జగదీష్, డిఎస్ఓ నిత్యానంద్ తహాహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లను వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగాలు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగు లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైతే అదన పు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు. ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు, ఇతర రవాణా వాహనాలను సమృద్ధిగా అందుబాటులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీ డ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్ యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్య ం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది రైస్ మిల్ యజమాని సురేష్ యాదవ్ పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, వారి మానసికశారీరక వికాసానికి దోహదపడడం లక్ష్యంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో మే 11న ప్రారంభమైన సమ్మర్ క్యాంప్ మే 25న విజయవంతంగా ముగిసింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిబిరం విద్యార్థులకు కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా, జీవితానికి ఉపయోగపడే ప్‌లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకుంటూ ఆనందంతో గడిపారు. ఆటలు, కళలు, సంగీతం, యోగా, కరాటే, నృత్యం వంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచాయి అని అన్నారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి కృషి చేసిన డాన్స్ మాస్టర్ చింటూ కరట మాస్టర్ నైనిశా యోగా మాస్టర్ అనంతరెడ్డి మ్యూజిక్ టీచర్ చంద్ర గౌడ్ ప్రతి శిక్షకుడికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ శిక్షకులందరూ విద్యార్థులను ప్రేమతో, సహనంతో శిక్షణ ఇచ్చి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చారు. అని ఆయన అన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా విద్యార్థులు కేవలం కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడమే కాకుండా, సమయపాలన, క్రమశిక్షణ, జట్టు భావన, పరస్పర గౌరవం వంటి మంచి విలువలను కూడా అలవరుచుకున్నారు. అని ఆయన అన్నారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం, శిక్షకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విజయ్ మోహన్ రాజ్, ఖదీర్ పాషాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం బిసి కులాల పేర్ల మార్పుపై జీవో జారీ

**ప్రజాపక్షం/నెక్కొండ:** బిసి కమిషన్ సిఫారసుల మేరకు సమాజ గౌరవాన్ని కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం బిసి కులాల పేర్లలో పలు మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెంబర్ 4ను మే 23న విడుదల చేసింది. జీవో ప్రకారం పలు కులాల పాత పేర్లను గౌరవప్రదమైన కొత్త పేర్లతో మార్చారు. వాటిలో ముఖ్యంగా వంజ రాజ్‌ను పిచ్చిగుంట్ల కులాన్ని ఇకపై వంజ రాజ్(మాత్రమే)గా పేర్కొనున్నారు. మన్నార్ అనే పదాన్ని అవమానకరంగా భావించడంతో ఇకపై ధోబిగా వ్యవహరించనున్నారు. గ్రూప్ డి సీరియల్ నెంబర్ 5లో ఉన్న ఎంట్రీకి మేరు అనే పేరును ప్రయోగించనున్నారు. వీరముష్టి అనే పేరును వీరభద్రియగా మార్చారు. తమిళ ఎంట్రీలో ఉన్న హూడ్ర కులం పదాన్ని పూర్తిగా తొలగించారు. దొమ్మర అనే కుల పేరును ఇకపై గడ వంశీయగా మార్చారు. బుడుబుక్కల కులాన్ని శైవ క్షత్రియగా పర్యాయపదంగా పేర్కొన్నారు. ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారం అన్ని వర్ణాల గౌ రవం, ఆత్మ గౌరవం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

# పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం రక్షణ కవచం

**ప్రజాపక్షం/ములుగు:** పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం ఒక రక్షణ కవచంలా ఉంటుందని, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం...2013పై ప్రతి మహిళలను వేధిస్తే చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో భాగంగా మహిళల భద్రత... రక్షణ కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలు గౌరవంగా, భయభ్రాం తులు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని అన్నారు. పోష్ చట్టంపై ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. బతుకు ఆగం అనే నినాదంతో బాల్య వివాహాల రహిత ములుగు జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు చట్టబద్ధమైన దత్తతను ప్రోత్సహించడం కోసం, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన పెం చుట కోసం దత్తత సహాయక కేంద్రంను ప్రారంభించి మహిళా భద్రతపై సంతకాల సేకరణను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రకళ, ఆర్‌డిఓ వెంకటేష్, డిఎస్‌పి కిషోర్, జిల్లా అధికారులు, సిడిపిఓలు, మండలాల ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడి వడ్ల కుప్పలు అక్కడే కొనుగోలు చేసేదెప్పుడూ.. ?

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం కల్వకుంట, రజాక్‌పల్లి, సొసైటీ కొనుగోలు కేంద్రంలో కాంటాలు కాకపోవడంతో వడ్ల కుప్పలు ఎక్కడికక్కడే పేరుకుపోయాయి. ధాన్యం తెచ్చి 45 రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జ్, సీఈఓ గత 20 రోజుల నుండి సెంటర్ వైపు వచ్చిన దాఖలాలే లేవని, తమ గోడు వినేవారే కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు రైతుల నుండి కాంటా చేసుకొని రైస్ మిల్లులకు లారీలో తరలించిన ధాన్యం తక్కువ వస్తున్నాయని రైతుల భయభ్రాంతులకు గురి చేసి వారిని డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. నెలల నుండి రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి కుప్పలు పోసి తిప్పలు పడుతున్న ఎవరు పట్టించుకున్న పాపనా పోలేదు. ఈ అకాల వర్షాలకు వడ్లు ఎక్కడ తడిసిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల చెక్‌డ్యాంలో గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైనట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 25 సంవత్సరాల వయస్సు గల ఓ యువకుడు ఫ్రంచ్‌కట్ గడ్డంతో, రెండు జతల బట్టలున్న బ్యాగుతో ఏడుపాయల వనదుర్గమ్మ దర్శనం కోసం వచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం చెక్‌డ్యాం వద్ద స్నానం చేయడానికి నీటిలోకి దిగిన యువకుడు ప్రమాదవశాత్తు మునిగిపోయినట్లు సమాచారం. చెక్‌డ్యాం ఒడ్డున బట్టలు, బ్యాగు కనిపించడంతో అనుమానం చెందిన స్థానికులు వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. గజఈతగాళ్ల సహాయంతో నీటిలో గాలింపు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ ఎలాంటి వివరాలు లభించలేదు. అనంతరం పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి ఫోటో ఆధారంగా ఎవరైనా గుర్తిస్తే పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ (87126 57920), మెదక్ రూరల్ సీఐ జార్జ్ (87126 57916)లను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## మున్సిపల్‌లో జరుగుతున్న వివాదాలపై జెసిపి పిర్యాదు

**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటిలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న వివాదాలపై సోమవారం ప్రజావాణిలో పోచమ్మల అశ్విని శ్రీనివాస్ అదనపు కలెక్టర్ నగేష్‌కు పిరాయ్యదు చేశారు. అవినీతి జరిగిందని చెబుతున్న పాలకులు అకౌంటెంట్ కార్యాలయానికి తాళం వేయడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. మున్సిపాలిటిలో అవినీతి జరిగిందా ..లేదా అనే వివాదస్పదమైన సమస్యను అదికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యంపై ఆర్‌డీఓకు వినతి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** పిల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద లారీలు రాకపోవడంతో జాప్యం జరుగుతుందని పిల్లుట్ల గ్రామ రెండవ వార్డు సభ్యులు పిల్లి మధు నర్సాపూర్ ఆర్‌డీఓ కార్యాలయంలో అధికారులను కలసి వినతిపత్రం అందజేశారు. లారీలు వెంటనే అందుబాటులోఉంచి వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, తాగునీరు, డ్రైనేజి తదితర ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దినేష్‌రెడ్డి, కమ్మరి వినయ్, పిల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొన్నె గ్రామంలో మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్ శాస్త్రోక్తంగా పూజలు చేసి పనులను ప్రారంభించారు. మహిళా సంఘాల సమావేశాలు, కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. దీంతో గ్రామ మహిళా సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్, పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ తేలు శ్రీనివాస్, సీఏలు రేణుక, రమ్య, వీవో అద్యక్షులు, సభ్యులు, గ్రామ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### సంక్షేమ కమిటీ వినతి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** తెలంగాణ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించింది. జనగామ డిపో మేనేజర్‌కు, జిల్లా కలెక్టర్‌కు ప్రతినిధి బృందం వినతి పత్రం సమర్పించి సీఎం కార్యాలయానికి తెలుపాలని నాయకులు కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్పీస్ 2017 అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, లీవ్ ఎన్ క్యాష్ మెంట్ పీఎఫ్, డీడీ బకాయిలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ కమిటి నాయకులు ముత్తయ్య, యాకయ్య, రాజు, ఇ ఆర్ రెడ్డి, ఉపచారి, చందర్, నరసింహులు, యుఎన్ రెడ్డి, రాజేశం, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార ప్రదర్శన



**ప్రజాపక్షం/జనగామ:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి 30 వరకు నిర్వహిస్తున్న మహిళా సంక్షేమ వారోత్సవాలు సందర్భంగా సోమవారం పట్టణంలోని కల్లెం రోడ్డులో గల మార్కండేయ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా స్థాయి పోషకాహార ప్రదర్శన, ఆరోగ్యకరమైన వంటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసి, జిల్లా సంక్షేమాధికారి బెన్షాలోమ్ హాజరై అంగన్వాడి టీచర్లు, తల్లులు ప్రదర్శించిన వివిధ రకాల ఆరోగ్యకరమైన వంటకాలను అభినందించారు. అనంతరం 594 మంది గర్భిణులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు మణెమ్మ, విజయ చంద్రిక, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేధిస్తే కఠిన చర్యలు

### మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యం
### జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహాదేవరావు



**ప్రజాపక్షం/ములుగు:** పని ప్రదేశాలలో మహిళలకు పోష్ చట్టం ఒక రక్షణ కవచంలా ఉంటుందని, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం...2013పై ప్రతి మహిళలను వేధిస్తే చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాలలో భాగంగా మహిళల భద్రత...రక్షణ కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలు గౌరవంగా, భయభ్రాంతులు లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని అన్నారు. పోష్ చట్టం మహిళా ఉద్యోగులకు రక్షణ కవచంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యాలయంలో 10 మందికి పైగా ఉద్యోగులు ఉంటే అంతర్గత ఫిర్యాదుల కమిటీ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వేధింపులకు గురైన మహిలలు మౌనంగా ఉండకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. షీ టీమ్స్, భరోసా కేంద్రాల సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా సంక్షేమాధికారి ప్రేమలత మాట్లాడుతూ జిల్లాలో మే 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఘనంగా మహిళా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పోష్ చట్టంపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. బాల్య వివాహం..బతుకు ఆగం అనే నినాదంతో బాల్య వివాహాల రహిత ములుగు జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు చట్టబద్ధమైన దత్తతను ప్రోత్సహించడం కోసం, చట్టబద్ధమైన దత్తతపై అవగాహన పెంచుట కోసం దత్తత సహాయక కేంద్రంను ప్రారంభించి మహిళా భద్రతపై సంతకాల సేకరణను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, ఆర్‌డిఓ వెంకటేష్, డిఎస్‌పి కిషోర్, జిల్లా అధికారులు, సిడిపిఓలు, మండలాల ఎంఆర్‌ఓలు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్పాహారం పాత బిల్లులను తక్షణమే విడుదల చేయాలి




**ప్రజాపక్షం/ములుగు:** పాఠశాలలో జూన్ నుండి ప్రారంభమయ్యే అల్పాహారం పథకం సవ్యంగా జరగాలంటే 2023 ..2024 సంవత్సరానికి సంబంధించిన, అల్పాహారం పాత బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ డిమాండ్ చేశారు. ఏఐటియూసి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు కమిటీ ద్వారా గ్రీవెన్స్‌లో భాగంగా ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్, సంపత్‌రావుకు డిమాండ్లతో కూడి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023 అక్టోబర్ ఆరవ తేదీనపాఠశాలలో ప్రారంభించిన అల్పాహారం పథకంలో భాగంగా ములుగు జిల్లాలో 2024 నవంబర్ వరకు మధ్యాహ్న భోజన వంట కార్మికులు అల్పాహారం తయారుచేసి విద్యార్థులకు అందజేయడం జరిగిందని, కానీ నాటి నుండి నేటి వరకు బిల్లులు విడుదల చేయలేదన్నారు. ఒక్కొక్క పాఠశాల కార్మికురాలికి రూపాయలు లక్షకు తక్కువ కాకుండా పెండింగ్‌లో ఉండగానే మరల జూన్ నుండి అల్పాహారం పథకం ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కనుక ప్రభుత్వాన్ని కోరుకునేది ఏమిటంటే 2023–2024 సంవత్సరానికి సంబంధించిన అల్పాహారం పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, తద్వారా జూన్‌లో ప్రారంభించే అల్పాహార పథకం సజావుగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య, ముత్యం కొమురయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భారతి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, నాయకులు గున్నాల రాజకుమారి, అంకం పద్మ, భవాని, జనగాం శోభ, మద్దిబోయిన భారతి, భాగ్య, సంగు పోషమ్మ, నార్లగిరి సరిత, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటాం



**ప్రజాపక్షం/తొర్రూరు :** నిరుపేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మడిపెల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్‌రెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన ధర్మారపు ఎల్లయ్య ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న జక్కా మహబూబ్‌రెడ్డి, జక్కా ఇంద్రసేనారెడ్డిలు సోమవారం ఎల్లయ్య కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు. అనంతరం రూ.3వేల నగదు, 25కేజీల బియ్యం అందజేశారు. గోపాలగిరి గ్రామానికి చెందిన చెరకు భావన రూ.2వేలు నగదును ఎల్లయ్య కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలగిరి గ్రామ సర్పంచ్ యనమాల సావిత్రి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ధర్మారపు మధు, గోపాలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మారపు యాకసోములు, ఎనిమిదవ వార్డు మెంబర్ ధర్మారపు మోహన్, సీనియర్ నాయకులు చింతకుంట్ల దర్గయ్య, యనమాల శ్రీనివాస్, ఎస్కె.అలీ, రవి, కార్తీక్, మహేందర్, దేవేందర్, ప్రశాంత్, కార్తీక్, వేణు, వార్డు సభ్యులు ధర్మారపు వినోద, రిజ్వానా మోహన్, మడిపెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నెం సోమిరెడ్డి, అబ్బనపురి చారి, రేవూరి రాజేందర్‌రెడ్డి, యర్రం రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వం లక్ష్యం

### సర్పంచ్ సునీత కొమ్మాలునాయక్

**ప్రజాపక్షం/గూడూరు:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మహిళ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆమె పేర్కొన్నారు.మహిళల సంఘాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఇందిరా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోని కుటంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని సూచించారు.మహిళల ఆరోగ్య పరిరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని గర్భిణీ స్త్రీలకు షౌష్టికాహారం మెరుగైన వైద్య సేవలు అందించేలా గ్రామసభలు ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూన్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిడీపివో సువర్ణ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ పవన్ ఉపసర్పంచ్ చంటి స్వామి మహిళలు తదితరులు పాల్గోన్నారు.

## వెంగంపేట మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా వెంగంపేట గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమిపూజ నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థిక సామాజికంగా మరింత బలాన్ని చేకూర్చే లక్ష్యంతో ప్రతి గ్రామంలో మహిళా సంఘ భావనాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందని గ్రామ సర్పంచ్ గుగుతోల్ జవహర్ పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యే మురళినాయక్ ఎంపీ బలరాం నాయక్‌ల సహకారంతో గ్రామాల్లో మహిళా సంఘాలకు ప్రత్యేక భవనాలు ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. మహిళల సమావేశాలు శిక్షణా కార్యక్రమాలు స్వయం ఉపాధి కార్యకలాపాలకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్ఏఈ అఖిల్ సీసీ ఆశాపాషా వీఓ అధ్యక్షురాలు బొడ్డు సుగుణమ్మ ఉపసర్పంచ్ కట్ట భవాని విష్ణు వార్డు సభ్యులు గంద్రకొట ఉపేంద్ర పత్రి జ్యోతి బొడ్డు వెంకటయ్య మాజీ ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య తదితరులు పాల్గోన్నారు.

## నిప్పులు చెరుగుతున్న భానుడు పిట్టల్లా రాలుతున్న జనం

**ప్రజాపక్షం/గూడూరు:** ఉమ్మడి వరంగల్ తో పాటు మహబూబాబాద్ జిల్లాలో భానుడు నిప్పులు చెరుగుతున్నాడు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణాగ్రతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 9 గంటలకే మండుతున్న ఎండలు సాయంత్రం వరకు కొనసాగుతుండటంతో ప్రజలు బయటకు రావలంటేనే భయపడుతున్నారు. ముఖ్యంగా గూడూరు మండలంలోని గత కొన్ని రోజులుగా 44 నుండి 49 డీగ్రీల వరకు ఉష్ణాగ్రతలు నమోదువుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అధిక ఎండల ప్రభావంతో చిన్న పిల్లలు వృద్ధులు కూలీ కార్మికులు తీవ్రంగా వడదెబ్బకు గురవుతున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో వడ దెబ్బతో అనారోగ్యానికి గురైన వారి సంఖ్య పెరుగుతుండగా కొందరు మృతి చెందిన ఘటనలు ప్రజలను కలవరపెడుతున్నాయి.ఎండ తీవ్రత కారణంగా మధ్యాహ్న సమయంలో రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి.అత్యవసర పనులు తప్ప ప్రజలు బయటకు రావడం తగ్గించారు.వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కూలీలు తీవ్రమవుతోంది. చెరువులు ఎండిపోవడం భూగర్భజలాలు తగ్గిపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత నెలకొంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వడదెబ్బ డీహైడ్రేషన్ జ్వరాలతో వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని వైద్యులు తెలిపారు.వైద్య అధికారులు ప్రజలకు పలు సూచనలు చేస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని తప్పనిసరిగా తాగునీరు మజ్జిగ ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని సూచిస్తున్నారు. చిన్న పిల్లలు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు.ఇక అధికారులు గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీరు అందించే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పెరుగుతున్న ఎండలు తీవ్రతతో ప్రజలు భయాందోళనలకు గురవుతుండగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## యుపిహెచ్‌సి తరలింపును నిలిపివేయాలని వినతి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి:** మెట్‌పల్లి పట్టణంలోని సాయిరాం కాలనీ నాలుగో వార్డు ప్రజల ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయంలో యుపిహెచ్‌సిపట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అర్బన్ కాలనీకి తరలించవద్దని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఒంటెల మధు మాట్లాడుతూ, నాలుగో వార్డులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఎంతో ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.నాలుగో వార్డు మాత్రమే కాకుండా సమీప వార్డుల ప్రజలు కూడా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం కేంద్రాన్ని అర్బన్ కాలనీకి తరలిస్తే పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పట్టణ నడిబొడ్డున ప్రజలకు సౌకర్యవంతంగా ఉన్న ఈ ఆరోగ్య కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ ఆర్‌డిఒ గారు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ అధికారులకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రంగు సంపత్ గౌడ్, గంగారెడ్డి, కిరణ్, రమేష్,మోహన్,జాదల్ కమల,మౌనిక,లక్ష్మి ,రంగుఇందు,హర్ష, నాగమ్మ,తదితరకాలనీవాసులుపాల్గొన్నారు .

## జన్మదిన సందర్భంగా రైతుకు ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** గొర్రెపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై గెల్లే మల్లేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా వేంపల్లి గ్రామం కు చెందిన మహిళ రైతుకు ఆర్థిక సాయం సోమవారం అందించారు. రైతు సహాయ పడాలని ఉద్దేశంతో జన్మదిన సందర్భంగా గ్రామానికి చెందిన మహిళ రైతు అంజమ్మకు పంట పెట్టుబడి సాయం కింద ఐదు వేల రూపాయల నగదును మాజీ సర్పంచ్ బిట్ల సరోజన చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దానవేణి రాజశేఖర్ యాదవ్, శ్రీనివాస్ ,నరసయ్య ,సంజీవ్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉమెన్స్ వీక్స్ కార్యక్రమాలు



**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో సోమవారం ఉమెన్స్ వీక్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పిహెచ్‌సి కేంద్రాల్లో రక్త పరీక్షలు నిర్వహించి, పోషకాహారం ప్రాముఖ్యత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించారు. అలాగే పోషణ ప్రతిజ్ఞ చేయించి, స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో వంటల ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి, పిహెచ్ఎన్ఒ హేమలత, అంగన్వాడీ టీచర్లు కాట భాగ్య, ఇందిరా ,ప్రమీల,రాజ కళ,రమాదేవి, మంజుల, రాధా,ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,గర్భిణీలు ,తల్లులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూపలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

# వివో సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం /పెగడపల్లి :** తెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వాలంబనకు పెద్దపీట వేస్తోందని పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు.మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో సోమవారం ఐకెపి మహిళా వివో సంఘ భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ ఎల్కటూరి రవి తోకలిసి ఆయన భూమి పూజ చేసి,శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి విశేష కృషి చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ఆన్‌లైన్ ద్వారా వివో సంఘ భవనాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ,ప్రతిపాదనల మేరకు పెగడపల్లి మండలంలోని 23 గ్రామాలకు గాను రికార్డు స్థాయిలో 33 వివో సంఘ భవనాల నిర్మాణాలు మంజూరయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం మండల వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 30 లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు వెల్లడించారు. ప్రభుత్వం కేటాయించిన నిధులతో అన్ని గ్రామాల్లో వివో సంఘ భవనాల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుప్పాల అంజి, వివో సంఘం అధ్యక్షురాలు రాణి, పంచాయతీ కార్యదర్శి శంకర్, సిఏ దేవారం, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కల్లేపల్లి రాజు,ముఖ్య నాయకులు పాపిరెడ్డి,కోల రాజయ్య,ఐకెపిసిసిలు, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది

### మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందించిన నేతలు



**ప్రజాపక్షం/కరీంనగర్:**కరీంనగర్ నగరంలోని డంప్ యార్డ్ తో కొన్ని సంవత్సరాలుగా ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, సమీప కాలనీల ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిందని, వెంటనే డంప్ యార్డును అక్కడి నుండి తరలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ సిపిఐ,సిపిఎం, బిఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నేతలు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, గుడి కందుల సత్యం, జంగిలి ఐలందర్ యాదవ్, జిందం ప్రసాద్, కొక్కిరాల సత్య రావు మున్సిపల్ ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో డంప్ యార్డ్ పొగ వల్ల ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, దీనిని పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. అధికారంలోకి రాగానే డంప్ యార్డ్ సమస్య పరిష్కారిస్తామని చెప్పి ఎన్నికల్లో మాట ఇచ్చి ఇప్పుడు మాట మార్చడం సరైనది కాదన్నారు. గత పాలకులు కోట్ల రూపాయలు డంప్ యార్డ్ పరిష్కారం కోసం నిధులు కేటాయిచామన్నారు... తప్ప సమస్య పరిష్కరించలేదని, ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం డంపు యార్డ్ పరిశీలించి పరిష్కారిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా ఒక కుప్ప కూడా తీసివేయలేని దుస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప డంపింగ్ యార్డ్ సమస్య తీరడం లేదని వెంటనే డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో రాజకీయ పక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వినతి పత్రంకు స్పందించిన అధికారులు ఆరు నెలల్లో డంప్ యార్డును కరీంనగర్ నుండి తరలిస్తామని, విలీన గ్రామాల నుండి ట్రాక్టర్ ల ద్వారా వచ్చే చెత్తను కూడా ఆ విలీన గ్రామాల్లోనే డంపు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సిపిఐ నాయకులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు,బీర్ల పద్మ,కొట్టే అంజలి, మామిడిపల్లి హేమంత్, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశం ఎందుకు నిర్వహించడం లేదు?

### ముత్తారం బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి

**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే మండల సర్వసభ్య సమావేశాన్ని ఎందుకు నిర్వహించడం లేదని అధికారులను బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని ఆయన గుర్తు చేశారు.నూతన సర్పంచులు ఎన్నికై ఐదు నెలలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు.ఈ సమావేశం లేకపోవడం వల్ల గ్రామాలలో ప్రజలు తాగునీటి సమస్యలతో పాటు ఇతరత్రా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా గ్రామాలలో పర్యటించడం లేదని, ప్రస్తుతం ఏ శాఖకు ఏ అధికారి ఉన్నారో కూడా అర్థం కాని గందరగోళ పరిస్థితి నెలకొందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఒకవేళ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే,సర్పంచులు మరియు అధికారులు కలిసి గ్రామ సమస్యలపై చర్చించి,ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కారాలు చూపే వీలుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి,తక్షణమే మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత

**ప్రజాపక్షం/కరీంనగర్:**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**ప్రజాపక్షం /మెట్‌పల్లి :**మెట్‌పల్లి పట్టణంలో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ వెంచర్లు, లేఅవుట్లపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.26వ వార్డు కౌన్సిలర్ బొడ్ల రమేష్ మాట్లాడుతూ, పట్టణంలోని బచ్‌పన్ స్కూల్ సమీపంలో సర్వే నంబర్లు 983, 984, 985, 1001లో రియల్ ఎస్టేట్ వ్యాపారి దానవేణి అలియాస్ కలర్స్ గంగాధర్ వ్యవసాయ భూముల్లో మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్లు వేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి రోడ్లు, లింక్ రోడ్లు లేకుండానే లేఅవుట్లు ఏర్పాటు చేసి, చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు.అక్రమంగా ఏర్పాటు చేసిన లేఅవుట్ల హద్దు రాళ్లను వెంటనే తొలగించాలని, ఇందుకు సహకరించిన టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయక ప్రజలు ఇలాంటి అక్రమ లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.అదేవిధంగా, మెట్‌పల్లి పట్టణంలో మరెన్నో అక్రమ లేఅవుట్లు కొనసాగుతున్నాయని, వాటిపైనా సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ వినతిపత్రంపై 26వ వార్డు కౌన్సిలర్ బొడ్ల రమేష్, 15వ వార్డు కౌన్సిలర్ అరిగెల అనూషరాకేష్, 16వ వార్డు కౌన్సిలర్ అరిసె వనజమురళి, 9వ వార్డు కౌన్సిలర్ బొడ్ల వసుధనాగేష్ సంతకాలు చేసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఇటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన న్యాయవాది ఖాజా మొయినోద్దీన్ దారుణహత్యను ఖండిస్తూ సోమవారం జగిత్యాల జిల్లా ధర్మపురిలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి బందెల రమేష్,రామడుగు రాజేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర రాజధానిలో న్యాయవాది మోహిజుద్దీన్ ను ఆయన ఇంటి పరిసరాల్లోనే దుండగులు అత్యంత కిరాతకంగా కారుతో ఢీకొట్టి చంపడం దారుణమని అన్నారు.ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తూ ధర్మపురిలో కోర్టు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. న్యాయవాది మరణానికి కారణమైన భాద్యులపై ప్రభుత్వం వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్,రాజేష్ లు కోరారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రౌతు రాజేష్,కస్తూరి శరత్ కుమార్,గొంటి కిరీటి,చిలువేరి మనోహర్,తదితరులు ఉన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన బొమ్మ శ్రీరాం చక్రవర్తి

**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమాకమైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హైదరాబాద్ లోని సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి, తనకు మునూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ పదవి కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, మున్నూరుకాపు సామాజిక వర్గ అభివృద్ధికి, కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాలను పేదలకు అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు.